ANDHRA JYOTHI

- 8 MAY 2020

- 8 MAY 2020

## హరియాణా నుంచి యానాం చేరుకున్న విద్యార్థులు

• చెక్‌పోస్టు వద్ద స్క్రీనింగ్ • హోం క్వారంటైన్‌కు తరలింపు

**యానాం, మే 7:** హరియాణాలోని యమునానగర్ విద్యాలయంలో చదువుతున్న యానాం జవహర్ నవోదయ విద్యార్థులు 15 మంది లాక్‌డౌన్ కారణంగా అక్కడ చిక్కుకున్నారు. జాతీయ సమైక్యత పథకంలో భాగంగా విద్యార్థులు ఇలా వివిధ రాష్ట్రాలకు కొద్దిరోజులు వెళతారు. అలా వెళ్లిన వారిని ఇక్కడకు తీసుకురావడానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా ఎంతో కృషి చేశారు. తొలుత వారిని హరియాణా ప్రభుత్వం మధ్యప్రదేశ్ వరకు పంపింది. అక్కడి నుంచి యానాంకు ప్రత్యేక బస్సులో తీసుకువచ్చారు. విద్యార్థులకు చెక్‌పోస్టు వద్ద స్క్రీనింగ్ టెస్టు చేశారు. పరిపాలనాధికారి శివరాజ్‌మీనా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోం క్వారంటైన్‌కు తరలించారు.



హరియాణా నుంచి యానాం వచ్చిన నవోదయ విద్యార్థులతో మాట్లాడుతున్న పరిపాలనాధికారి శివరాజ్‌మీనా

ENADU

- 8 MAY 2020

**యానాం:** హరియాణాలోని యమునానగర్ నవోదయా విద్యాలయంలో చిక్కుకుపోయిన 15 మంది విద్యార్థులు ఎట్టకేలకు గురువారం సాయంత్రం యానాం చేరుకున్నారు.

PRAJA SAKTHI

- 8 MAY 2020

## యానాం చేరుకున్న విద్యార్థులు

**యానాం :** హర్యానాలోని యమునానగర్ నవోదయ విద్యాలయలో చదువుతున్న యానానికి చెందిన విద్యార్థులు ప్రత్యేక బస్సులో గురువారం సాయంత్రం క్షేమంగా వచ్చారు. మొత్తం 15 మంది విద్యార్థులు అధికారులు దగ్గరుండి తీసుకొచ్చారు. నల్లచెరువు చెక్ పోస్టు వద్ద ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా వారిని పరామర్శించి క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా హోమ్ క్వారంటైన్‌లో ఉండాలని సూచించారు.

**యానాం :** బుద్ధ జయంతి సందర్భంగా బుద్దిస్ట్ సొసైటీ, డాక్టర్ బిఆర్,అంబేద్కర్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పేదలకు నిత్యావసర సరుకులు అందించారు. తొలుత అంబేద్కర్ నగర్ బుద్ధ ఉద్యానవనంలో బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మోకా మోహనరావు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తిరుపతి నాగేశ్వరరావు, పండు సిద్ధార్థకుమార్, ఎన్.సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

**యానాం :** యానాం బైపాస్ రోడ్డులో బైకుపై వస్తున్న మహిళ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలివి. కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన పులుగు సుజాత తన భర్తతో కలిసి బైకుపై అంతర్వేది నుంచి వస్తోంది. యానాం గణపతినగర్ వద్ద గ్యాస్ సిలెండర్ల లోడుతో వస్తున్న లారీ వీరి బైకును ఢీకొంది. దీంతో సుజాత ఎడమ చేతికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను యానా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఎస్ఐ రాము కేసు దర్యాప్తు చేస్తున్నారు.